ప్రకాశం జిల్లా                                                                                    తేది:24.02.2024

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా పెంచి, ముమ్మరంగా తనిఖీలు చేయాలి

క్షేత్ర స్థాయిలో ముందస్తు సమాచార వ్యవస్థను మెరుగుపరచుకొని నిరంతర దాడులు చేస్తూ మత్తు పదార్థాల ఆనవాళ్ళు లేకుండా సమూలంగా అరికట్టాలి

పెండిగ్ కేసుల ఛేదింపు పెరగాలి... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేటట్టు కృషి చెయ్యాలి

ఇతర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా ఉంచాలి.

జిల్లాలో నాటుసారా, గంజాయి వంటి మాదకద్రవ్యాల (NDPS) సరఫరా, విక్రయం, ఇతర రాష్ట్రాల అక్రమ లిక్కర్, ఇసుక సంబంధిత కేసులు, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు తదితర అంశాలపై శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (SEB) అధికారులతో ఎస్పీ గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలోని సెబ్ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు సమీక్షించి ఆయా కేసుల దర్యాప్తులో పురోగతి, ముద్దాయిల అరెస్ట్ లపై ఆరా తీసి వారికి పలు సూచనలు మరియు సలహాలు తెలియచేసారు. దర్యాప్తు అధికారులు పెండింగ్ కేసులను త్వరితగతిన చేదించాలని, దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ నిందితులకు శిక్షలు పడేలా చేయాలన్నారు.

జిల్లాలో సారా తయారీ, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, నాటుసారా కాచే పాత నేరస్థులపై నిఘా కొనసాగించాలని, మళ్లీ నేరాలకు పాల్పడితే కేసులతో పాటు బౌండోవర్లు చేయించాలన్నారు. గ్రామల్లో నాటు సారా విక్రయాలు కేంద్రాలును గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పోలీసులు మరియు SEB సిబ్బంది సంయుక్తంగా కార్డెన్ & సెర్చ్ నిర్వహించి, నాటు సారా తయారీకు వినియోగించి ముడిపదార్థాలను నిర్వీర్యం చేయాలన్నారు.

అలాగే ఇతర రాష్ట్రాల నుండి NDPL లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలని, జిల్లా సరిహద్దుల చెక్‌పోస్టుల వద్ద నిత్య వాహన తనిఖీలు చేస్తూ ఇతర ప్రాంతాల నుంచి అక్రమ మద్యం రవాణాకు చెక్ పెట్టాలని, రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా పెంచి, ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు.

జాతీయ రహదారులు, పారిశ్రామిక వాడలు, మారుమూల ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి సరఫరా ఎక్కడి నుండి ఎక్కడికి చేరుతుందో, చివరిగా ఎవరు వినియోగిస్తున్నారో అంత వరకు గల నెట్వర్క్ ను ఛేదించి వారందరిపై కఠినమైన శిక్ష పడేలాగా కేసులు నమోదు చేసి, జిల్లాలో గంజాయి ఆనవాళ్ళు, అవశేషాలు లేకుండా సమూలంగా అరికట్టాలని,

మాదక ద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావాలపై కాలేజీల్లో విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించి, వారు గంజాయి కోరల్లో చిక్కుకోకుండా వారి భవిష్యత్తును కాపాడాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని బార్ & రెస్టారెంట్ల ఇండెంట్లు లను తరచూ పరిశీలించాలని, ఏమైనా అవకతవకలను గుర్తించిన ఎడల ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు.

నాటు సారా, గంజాయి, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యం, నిషేధిత పొగాకు ఉత్పత్తుల రవాణా, విక్రయాలు అరికట్టేలా ఎస్ఈబి, జిల్లా పోలీస్ సిబ్బంది పక్కా ప్రణాళికను రూపొందించుకుని సమన్వయంతో ఎప్పటికప్పుడు ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు *SEB ES* రవి కుమార్, మార్కాపురం *AES* దుర్గా ప్రసాద్, *CI* వంశీధర్, *SEB* సిఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.









